పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత
- ఆదర్శ పాఠశాల సందర్శన

మల్లాపూర్: లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, నవంబర్ 19: కాంగ్రెస్ సర్కార్ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన 76 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి నోటికి వచ్చినంటూ ఇష్టానుసారంగా హామీలు ఇచ్చారని, కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ప్రజలకు అందిచాల్సిన సంక్షేమ పథకాలే సక్రమంగా ఇవ్వడం లేదని, రైతుబంధు, పంట రుణ మాఫీ డబ్బులు అందక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం స్థానిక ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడ్పుల పుష్పలత-నర్సయ్య దంపతులను సన్మానించారు. సమావేశంలో తహసీల్దార్ వీర్‌సింగ్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి, నవంబర్ 19: మెట్‌పల్లి పట్టణానికి చెందిన కళావతికి చికిత్స కోసం రూ. 75 వేల విలువైన ఎల్వోసీ మంజూరైంది. కాగా, కళావతి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఎల్వోసీ అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎల్ రమణతో వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను కలిసిన వెలమ సంఘం సభ్యులు

జగిత్యాల, నవంబర్ 19: పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్ రమణను మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా, నూతన కార్యవర్గాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి ఎన్నమనేని రాజలక్ష్మి నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఇమ్మనేని ప్రశాంత రావు, అయిల్నేని రవీందర్‌రావు, కార్యవర్గ సభ్యులు అజయ్ రావు, అనిల్ కుమార్, మేన్నేని ప్రవీణ్ రావు, రాంప్రసాద్‌రావు, పునుగోటి సురేందర్‌రావు, మేన్నేని సురేందర్ రావు, బోయినపల్లి హరిప్రియ, అయిల్నేని శ్రీలత, బల్మూరి సరళ, వెలమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షులకు అభినందన

బీఆర్ఎస్ మండలాధ్యక్షులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల, నవంబర్ 19: బీఆర్ఎస్ జగిత్యాల, బీర్పూర్, సారంగాపూర్ మండలాల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు, నేరెళ్ల సుమన్, తేలు రాజు, సారంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి జగిత్యాలలో ఎమ్మెల్సీ ఎల్ రమణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రమణ, ప్యాక్స్ మాజీ చైర్మన్ సత్యం రావు, పట్టణాధ్యక్షులు సతీశ్, గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి

కోరుట్ల రూరల్, నవంబర్ 19: వెంకటాపూర్‌లో మాజీ సర్పంచ్ బాస భూమయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. భూమయ్య పార్థివ దేహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోయిని పెల్లి సత్యంరావు, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యుడు కట్కం రాజేశ్, కౌన్సిలర్ నాగభూషణం, నాయకులు విఠల రవీందర్‌రెడ్డి, బర్కం నర్సయ్య, ఖాజాబీ, నబీ, గంగాధర్, పడాల లచ్చన్న, రమేశ్, రాజేశం, నారాయణ తదితరులున్నారు.

గాయత్రీ మహాయజ్ఞం

జగిత్యాల టౌన్, నవంబర్ 19: జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో హరిద్వార్‌కు చెందిన విశ్వగాయత్రీ పరివార్ శాంతికుంజ్ ఆధ్వర్యంలో 24 కుండముల గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిద్వార్‌కు చెందిన శివాజీ రావు, సందీప్ బిస్నేయి, గణపతి విష్ణువ్ పాటి, గాయత్రీ పరివార్ సభ్యులు వేముల రాంరెడ్డి, కటుకం అమర్నాథ్, రామాలయ అధ్యక్షుడు మాధవరెడ్డి, రంగు రాజయ్య, ఎలగందుల సుధాకర్, కుందారపు ప్రభాకర్, రిటైర్డ్ ఉద్యోగి రాజన్న, అశోక్‌జీ, జలంధర్‌రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

సారంగాపూర్/కొడిమ్యాల, నవంబర్ 19: సారంగాపూర్, బీర్‌పూర్‌తో పాటు కొడిమ్యాల మండలం పూడూర్‌లోని రైతువేదికల్లో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్ర వేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో కొడిమ్యాల ఏవో జ్యోతి, ఏఈవోలు వెంకటేశ్, వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలైన విత్తనాలు అందిస్తున్నం

- తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

మాట్లాడుతున్న సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

జగిత్యాల టౌన్, నవంబర్ 19: రైతులకు మేలైన విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, సహకార శాఖలు, జిల్లా కో-ఆపరేటివ్, మార్కెటింగ్, ఆగ్రోస్ సంస్థల సమన్వయంతో మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వరి విత్తనాలను రకరకాల పేర్లతో ప్రైవేట్ కంపెనీల వారు రిలీజ్ చేసి ఎక్కువ దిగుబడి వస్తుందని రైతులను మభ్య పెడుతున్నారే తప్పా తెలంగాణ ప్రభుత్వం సప్లయి చేస్తున్న సీడ్స్‌కు ప్రైవేటు సీడ్స్‌కు దిగుబడిలో పెద్దగా వ్యత్యాసం ఉండదని స్పష్టం చేశారు. వరి విత్తనాలు ఏరకమైనా ఎకరాకు 28 నుంచి 33 క్వింటాళ్లలోపు మాత్రమే దిగుబడి వస్తుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ సీడ్స్‌ను సాగు చేసిన రైతులకు నష్టం జరిగినట్లు దాఖలాలు లేకపోవడం సంతోషకర విషమయన్నారు. రైతులకు విత్తనాలు అందించడానికి ఈ ఒక్క నమ్మకమే సరిపోతుందన్నారు. రాష్ట్రంలో అనేక రకాలైన ప్రైవేట్ విత్తనాలు వచ్చినా వాటికి ధీటుగా ప్రభుత్వ విత్తనాలను రైతులకు అందిస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 19: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎల్లూరి కిరణ్‌కుమార్ సూచించారు. మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930కు సమాచారం అందించాలన్నారు. తద్వారా మనం కోల్పోయిన నగదు తిరిగి రాబట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, అధ్యాపకులు వాసవి, ప్రమోద్, వరప్రసాద్, సంగీతా రాణి, రాంచంద్రం, నీరజ, సుజాత, ఎంఏ రహీమ్, శ్రీలత, జమున, సునీత, జ్యోత్స్న పాల్గొన్నారు.

బీట్‌లో దినుసుల కొనుగోళ్లు

జగిత్యాల టౌన్, నవంబర్ 19: జగిత్యాల మార్కెట్‌లో మంగళవారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 2051, గరిష్ఠ ధర రూ. 2430 చొప్పున ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీయూ 1010 రకం వరి ధాన్యం రూ. 1960-2155, ఆర్ఎన్ఆర్ రూ. 2280-2280, హెచ్ఎంటీ రూ. 1811-2281, జేఎస్ఆర్ రూ. 2240-2000 చొప్పున పలికినట్లు వివరించారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నాగభూషణం, తదితరులు

జగిత్యాల టౌన్, నవంబర్ 19: మహబూబ్‌నగర్‌లో ఈ నెలలో నిర్వహించిన అండర్ -19 రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థి జగన్నాథ అఖిల్ సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దాసరి నాగభూషణం తెలిపారు. విద్యార్థిని మంగళవారం ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, నవంబర్ 19: తమ డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు ఈనెల 27, 28వ తేదీల్లో కరీంనగర్ నుంచి వేములవాడ వరకు నిర్వహించే మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాచుపల్లి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్, ఉపాధ్యక్షుడు రాగుల రాజు, ప్రధాన కార్యదర్శి సత్యం, లింగారెడ్డి, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, నవంబర్ 19: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. ప్రధాన ఆలయంలో ఆంజనేయ స్వామితో పాటు లక్ష్మీ అమ్మవారు, వేంకటేశ్వరస్వామి, అనుబంధ ఆలయాలైన భేతాళస్వామి, కోదండ రామాలయం, బొజ్జపోతన, సీతమ్మ కన్నీటిధార, మునిగుహలు, తదితర ఆధ్యాత్మిక ప్రదేశాలను భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీని గమనిస్తూ ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో వైరాగ్యం అంజయ్య క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. అలాగే, స్వామి వారిని కరీంనగర్ జిల్లా జడ్జి ప్రతిమ, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి వేర్వేరుగా దర్శించుకోగా ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చెక్కిల్ల అశోక్, రాజేందర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, రామకృష్ణ, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, అర్చకులు శ్రీకాంత్, పవన్ పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో..

ధర్మపురి, నవంబర్ 19: ధర్మపురి క్షేత్రంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలి

జగిత్యాల రూరల్, నవంబర్ 19: అర్హులైన ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ఇతర పథకాలు గ్రామస్థాయిలో నమోదు చేస్తున్న తరుణంలో మంగళవారం తక్కళ్లపల్లిలోని లీడ్ బ్యాంక్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మధుసూదన్ మాట్లాడుతూ, 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారు బీమా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుష్ప, వీవోఏ లత, బీసీ పాయింట్ నిర్వాహకులు సతీశ్ రెడ్డి, శారద, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న రవిశంకర్

కొడిమ్యాల, నవంబర్ 19: మండల కేంద్రానికి చెందిన ఎడ్మల గంగారెడ్డి, అంతటి రాధ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను మంగళవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పులి వెంకటేశం, కొత్తూరి స్వామి, ఎండీ సల్మాన్, రాచకొండ చంద్రమోహన్, పవన్, రమేశ్, మనోజ్, లక్ష్మణ్, తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థి ప్రతిభ

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 19: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బండలింగాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి మణిదీప్ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఇన్‌స్ట్రక్టర్ కార్తీక్ తెలిపారు. కాగా, మంగళవారం మణిదీప్‌ను హెచ్ఎం జితేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లింబగిరి, మూర్తి అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

జగిత్యాల, నవంబర్ 19: జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జగిత్యాలకు చెందిన 170 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 12 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలోనే రూ.40 కోట్లతో జగిత్యాలలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

నేడు ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

మారుతీనగర్, నవంబర్ 19: మెట్‌పల్లి పట్టణంలో శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగద్గురు శంకరాచార్య, విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పద్మశాలీ కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సమగ్ర సర్వేలో ధర్మపురి రెండో స్థానం

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ధర్మపురి, నవంబర్ 19: సమగ్ర కుటుంబ సర్వేలో ధర్మపురి పట్టణం జిల్లాలో రెండో స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ధర్మపురి పట్టణంలో ఇప్పటి వరకు 91.26 శాతం సర్వే పూర్తయిందన్నారు. ఇంకా ఏమైనా కుటుంబాలు మిగిలి ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని, ఎన్యుమరేటర్లను పంపిస్తామని తెలిపారు. అలాగే, పట్టణంలో ప్లాస్టిక్ నివారణకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలన్నారు. ఆవులను రోడ్లపైకి రాకుండా యజమానులు చూసుకోవాలని, లేదంటే వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ బాలె గంగాధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, జలేందర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో కాలిన ఇల్లు పరిశీలన

సారంగాపూర్, నవంబర్ 19: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన చల్ల గంగన్న ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోగా మంగళవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి నూతన గృహ నిర్మాణానికి ప్రభుత్వ పరంగా రూ. 5 లక్షల గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేసి, సాయం అందించాలని సూచించారు. అలాగే, తాళ్లధర్మారం గ్రామంలో అన్నారపు రాములు మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్సీ వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, విండో చైర్మన్ నవీన్ రావు, ఏఎంసీ డైరెక్టర్ జోగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

మల్లాపూర్, నవంబర్ 19: వాల్గొండలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సంకటహర చతుర్థి

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 19: వెల్లుల్లలోని తూములవాడలో గల గణపతి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితుడు నంబి కిషన్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి అర్చన, అభిషేకం, విశేష పూజలు జరిపారు. అనంతరం నిర్వహించిన గణపతి హోమంలో పలువురు భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మహేశ్‌శర్మ, బాలకృష్ణశర్మ, సతీశ్‌శర్మ, పరమేశ్వర్ పాల్గొన్నారు.

గణపతి హోమం చేస్తున్న భక్తులు

నేత్ర వైద్య శిబిరానికి స్పందన



గ్రామస్తుడికి కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 19: ఇబ్రహీంపట్నంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్ సహకారంతో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. రేకుర్తి కంటి దవాఖాన వైద్యుడు ప్రభాకర్ 92 మందికి కంటి పరీక్షలు చేశారు. 36 మందిని శస్త్ర చికిత్స కోసం ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శాంత భూషణ్, బోనగిరి భూమేశ్, కోటగిరి రమేశ్, నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, రంజిత్‌రెడ్డి, ఆరె రమేశ్, అలిశెట్టి మోహన్, రెబ్బాటి రాజశేఖర్, అంకతి భరత్‌కుమార్, గూడూరు శ్రీకాంత్, సహకార సంఘం చైర్మన్ రాజన్న, నాయకులు లింబాద్రి, రాజారెడ్డి, ఏఎన్ఎం సుజాత, ఆశ కార్యకర్తలు లావణ్య, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

పెగడపల్లి: మరుగుదొడ్డి ఆవశ్యకతను వివరిస్తున్న మండల ప్రత్యేకాధికారి

పెగడపల్లి, నవంబర్ 19: ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మనోహర్ కోరారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ, మరుగుదొడ్ల వినియోగంతో పరిశుభ్రత పెరిగి రోగాలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారోబార్ స్వామి పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 19: పట్టణంలో మంగళవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పబ్లిక్ టాయ్‌లెట్ల వద్ద విధులు నిర్వహించే కేర్ టేకర్లకు ప్రశంసా పత్రాలు అందజేసి, సన్మానించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ తిరుపతి, అధికారులు మహేశ్, అశోక్, రమేశ్ తదితరులున్నారు.

వైభవంగా గోదావరి హారతి

గోదావరికి హారతి ఇస్తున్న అర్చకులు, భక్తులు

ధర్మపురి, నవంబర్ 19: ధర్మపురి క్షేత్రంలో గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నుంచి మేళతాళాల మధ్య గోదావరి నది వరకు వేద పండితులు, అర్చకులు, భక్తులు శోభాయాత్రగా చేరుకున్నారు. గోదావరి పుష్కర ఘాట్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద పండితులు గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు, భక్తులతో కలిసి గోదావరి నదికి హారతి ఇచ్చారు. అనంతరం నదిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

కథలాపూర్, నవంబర్ 19: ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అంజయ్య, నారాయణరెడ్డి, సంతోష్, ఎండీ అజీమ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మారుతీనగర్, నవంబర్ 19: మెట్‌పల్లి పట్టణంలో నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ముదిరాజ్ కులస్తులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

జగిత్యాల టౌన్, నవంబర్ 19: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీ బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాథం, నారెందుల శ్రీనివాస్, కస్తూరి లక్ష్మారెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 19: పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఝాన్